క్లుప్తంగా

స్టేషన్‌లో ఖాళీలను భర్తీ చేస్తాం



సూచనలిస్తున్న ఎస్పీ మల్లికాగార్గ్

సత్యవేడు: సత్యవేడు పోలీసు స్టేషన్‌లో ఖాళీలను భర్తీ చేస్తామని జిల్లా ఎస్పీ మల్లికాగార్గ్ తెలిపారు. బుధవారం సత్యవేడు పోలీస్ స్టేషన్, సర్కిల్ కార్యాలయాన్ని ఆమె తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఈసందర్భం పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది కొరతను తీర్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆంధ్రా–తమిళనాడు సరిహద్దు చెక్‌పోస్టులు నిరంతరం కొనసాగేలా పరిశీలిస్తామన్నారు. సీఐ దివాక్ రెడ్డి, ఎస్‌ఐ వీరాంజనేయులు పాల్గొన్నారు.

సరిహద్దు చెక్‌పోస్టుల తనిఖీ

నాగలాపురం: సరిహద్దులోని చెక్‌పోస్టులను జిల్లా ఎస్పీ మల్లికాగార్గ్ బుధవారం తనిఖీ చేశారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సురుటుపల్లి, దాసుకుప్పం చెక్ పోస్టులను పరిశీలించినట్లు ఆమె తెలిపారు.

మృతుల కుటుంబాలకు చేయూత



ముసలిపేడులో నగదును అందిస్తున్న శ్రీవాణిరెడ్డి

ఏర్పేడు: మండలంలోని ముసలిపేడు ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ఇటీవల రమణయ్య(52), సుబ్రమణ్యం(58), రాజమ్మ(58), కృష్ణమ్మ(61), శీనయ్య(65), సుబ్బమ్మ(64), కోబాక ఎస్సీ కాలనీలో బత్తెమ్మ(60), గురవమ్మ(72), కందాడు ఎస్సీ కాలనీలో వెంకటమ్మ(53), బుజ్జమ్మ(61), భాస్కరయ్య(56) అనారోగ్యంతో మృతి చెందారు. వీరి కుటుంబ పరిస్థితులను తెలుసుకుని బుధవారం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సతీమణి శ్రీవాణిరెడ్డి ఆయా గ్రామాలకు వెళ్లి ఒక్కో కుటుంబానికి రూ.10 వేలు నగదును అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, వెంకటేష్ యాదవ్, చెంగల్ రాయులు తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఎన్నికల విధులు

బుచ్చినాయుడుకండ్రిగ: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల విధుల్లో అలసత్వం వద్దని తహసీల్దారు పటాన్ మహ్మద్ అలీఖాన్ తెలిపారు. ఆయన బుధవారం కార్యాలయంలో ఎన్నికల కసరత్తు, ఓటరు లిస్టులపై అధికారులతో సమావేశం నిర్వహించారు. డీటీ చంద్రబాబునాయుడు పాల్గొన్నారు.

వనరాజ కోళ్లతో ఆదాయం

ఏర్పేడు: వనరాజా కోడిపిల్లల పెంపకంతో ఆదాయాన్ని పొందవచ్చని తిరుపతి శ్రీవేంకటేశ్వర పశు వైద్య విశ్వ విద్యాలయం అసోసియేట్ డీన్ జగపతి రామయ్య అన్నారు. బుధవారం మండలంలోని మన్నసముద్రంలో ఎస్సీ పాడి రైతులకు 30 యూనిట్లు వనరాజా కోడిపిల్లల ఉచితంగా పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి ఆదేశాల మేరకు రూ.4 వేలు విలువ చేసే వనరాజా కోడిపిల్లలను ఎస్సీ పాడి రైతులకు ఉచితంగా అందజేస్తున్నట్లు వివరించారు. సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, పశు వైద్య విశ్వవిద్యాలయం అధ్యాపకులు, ఏర్పేడు, రేణిగుంట పశు వైద్యాధికారులు పాల్గొన్నారు.


సుబ్రమణ్యరాజు సేవలు అభినందనీయం



సన్మానం అందుకున్న సుబ్రమణ్యం రాజు దంపతులు

వరదయ్యపాళెం: ఎంపీడీఓగా ఉద్యోగ విరమణ చేయనున్న సుబ్రమణ్యం రాజు సేవలు వెలకట్టలేనివని మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు దామోదర్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 29న ఉద్యోగ విరమణ చేయనున్న ఎంపీడీఓ సుబ్రమణ్యం రాజుకు బుధవారం వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. పలువురు నాయకులు, అధికారులు ఆయన సేవలను కొనియాడారు. సుబ్రమణ్యం రాజు దంపతులను సత్కరించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నాయుడు దయాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్వర్లు, సింగిల్ విండో చైర్మన్ హరిబాబురెడ్డి, నాయకులు బొప్పన తిలక్‌బాబు, పాల సుబ్రమణ్యం రెడ్డి, యూత్ కన్వీనర్ వినోద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సిపాయి భరోసా అందజేత



సిపాయి భరోసా అందజేస్తున్న ఎమ్మెల్సీ

శ్రీకాళహస్తి: పట్టణంలోని 35వ వార్డుకు చెందిన సుబ్రహ్మణ్యంరెడ్డి కుటుంబానికి బుధవారం సిపాయి భరోసా అందింది. సుబ్రమణ్యంరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. వారి కుటుంబ నేపథ్యం తెలుసుకుని బుధవారం రష్ ఆస్పత్రి అధినేత, ఎమ్మెల్సీ డాక్టర్ సుబ్రహ్మణ్యం వారి ఇంటికి వెళ్లి సిపాయి భరోసా కింద ఏడాదికి సరిపడే 40 రకాల నిత్యావసర సరుకులను అందజేశారు.

ప్రతి పౌర్ణమికి కైలాసగిరి ప్రదక్షిణ

- భరద్వాజ తీర్థంలో తెప్పోత్సవం
- తిరుమల తరహాలో ఆశీర్వాద మండపం
- శాశ్వత సిబ్బందికి ఇంటి స్థలాలు
- దేవస్థానం పాలకమండలి సమావేశంలో 33 కీలక తీర్మానాలు ఆమోదం



పాలక మండలి సమావేశంలో మాట్లాడుతున్న ఈఓ నాగేశ్వరరావు, పక్కన చైర్మన్ అంజూరు శ్రీనివాసులు

శ్రీకాళహస్తి: భక్తుల కోరిక మేరకు ప్రతి పౌర్ణమి రోజున కైలాసగిరి ప్రదక్షిణ నిర్వహించాలని, ఇందుకోసం ప్రచారరథం, రెండు బస్సులను ఏర్పాటు చేయాలని శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం పాలకమండలి తీర్మానించింది. ఆలయ పరిపాలన భవనంలో బుధవారం పాలకమండలి సమావేశం జరిగింది. పలు అంశాలపై చర్చించారు. 33 పనులను ఆమోదించారు. అనంతరం పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఈవో నాగేశ్వరరావు వివరాలను వెల్లడించారు.

- గిరిప్రదక్షిణ మార్గంలోని హరహర తీర్థంలో పునర్నిర్మాణంలో భాగంగా శివలింగం, అమ్మవారు, నంది విగ్రహం, సింహం, బలిపీఠం నూతనంగా ఏర్పాటు
- అర్ధనారీశ్వరాలయ ప్రాంగణంలో సప్తగోకులం ఏర్పాటు
- శ్రీకాళహస్తీశ్వరాలయ ప్రాంగణంలో సుపథ, వసంత మండపాల వద్ద సప్తగోకులం ఏర్పాటు
- ఈటీసీ సెంటర్ వద్ద శ్రీకాశీ విశ్వనాథస్వామి ఆలయం పక్కన కల్యాణ మండపం నిర్మాణం
- ఆలయంలోని శ్రీపంచముకేశ్వరస్వామి, బాలజ్ఞానాంబిక ఆలయ జీర్ణోద్ధరణ
- ఆలయంలో ఉచిత దర్శనం క్యూ, రూ.50క్యూలో వచ్చే భక్తులకు సేవల వివరాలు తెలిసే విధంగా టీవీల ఏర్పాటు
- అనుబంధ ఆలయం కుమారస్వామి తిప్పవద్ద వినాయకాలయం, నూతన మండపానికి ఆమోదం
- అనుబంధ కనకదుర్గమ్మ ఆలయం (కనకాచలం) కింద నుంచి పైవరకు భక్తుల కోసం ఎలక్ట్రికల్ లైన్, విద్యుత్ దీపాల ఏర్పాటు
- భరద్వాజతీర్థ వద్ద బిల్వ వనం ఏర్పాటు. భరద్వాజ తీర్థంలో స్వామి, అమ్మవార్ల తెప్పోత్సవం నిర్వహణకు పరిశీలన
- ఆలయంలో 20 ఏళ్లుగా ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్న ఆరుగురిని కాంట్రాక్టు పద్ధతికి మార్చేందుకు నివేదిక
- తిరుమల తరహాలో ఆశీర్వాద మండపం, టిక్కెట్ రూ.500గా నిర్ణయం
- గిరిప్రదర్శన మార్గంలోని హరహరతీర్థంలోని స్వామి,అమ్మవార్ల ఆలయానికి సిమెంటు రోడ్డు నిర్మాణం
- స్వర్ణముఖి నది రెండు వంతెనలపై విద్యుత్ స్తంభాలు, లైటింగ్ డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు
- తిరుమల తరహాలో బ్రహ్మోత్సవాల అనంతరం సిబ్బందికి బోనస్
- శాశ్వత సిబ్బందికి ఇంటి స్థలాల మంజూరు
- కాంట్రాక్టు ప్రతిపాదికన 10 సంవత్సరాలు పూర్తయిన వారిని రెగ్యులర్ చేసేందుకు ప్రతిపాదనలు
- ప్రతి పౌర్ణమిరోజున భక్తుల విన్నపం మేరకు గిరి ప్రదక్షిణ, ప్రచారరథం, రెండు బస్సుల ఏర్పాటు
- అంజూరు మండపం వద్ద దాతల సాయంతో ఇచ్చిన నంది విగ్రహం, శివలింగం ప్రతిష్ఠాపన
- ఆలయ ఆధ్వర్యంలో నిర్వహించే హోమాలకు పంచలోహ గుండాలను కొనుగోలు చేయాలని నిర్ణయం
- సన్నిధివీధిలోని రాఘవేంద్రస్వామి మఠం నుంచి స్నానఘట్టాల నిర్మాణానికి అనుమతి. ఇలా మొత్తం 33 పనులకు ఆమోదం తెలిపారు. పాలక మండలి సభ్యులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల పనులు ముమ్మరం



వాహన మండప నిర్మాణ పనులను పరిశీలిస్తున్న చైర్మన్ శ్రీనివాసులు, ఈఓ నాగేశ్వరరావు



స్వరూపానందస్వామికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న ఆలయ అధికారులు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పనులను వేగవంతం చేయాలని పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. బుధవారం ఈవో నాగేశ్వరరావుతో కలిసి సన్నిధివీధి డబుల్‌రోడ్డు నిర్మాణ పనులు, భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్న షెడ్లు, వాహన పార్కింగ్, వాహన మండలపాలను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సందర్భంగా వచ్చే భక్తుల సౌకర్యార్థం రూ.40లక్షలతో షెడ్డు నిర్మాణ పనులు, రూ.40లక్షలతో సన్నిధివీధిలో డబుల్ రోడ్డు నిర్మాణ పనులు, వాహనాల పార్కింగ్, వాహనాల మండపాల అభివృద్ధి పనులను వేగవంతం చేసినట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సామాన్య భక్తులకు మొదటి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. భక్తులు త్వరితగతిన దర్శించుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

శారదపీఠాధిపతికి ఆహ్వాన పత్రిక

శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని బుధవారం విశాఖ శారదపీఠాధిపతి స్వరూపానందస్వామికి ఆలయ అధికారులు ఆహ్వాన పత్రికను అందజేశారు. అధికారులు మల్లికార్జున ప్రసాద్, ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోనే టైలర్లకు గుర్తింపు



శ్రీకాళహస్తి: ర్యాలీలో పాల్గొన్న టైలర్లు



సత్యవేడులో టైలర్ల ర్యాలీ



వరదయ్యపాలెంలో అన్నదానం

శ్రీకాళహస్తి: టైలర్లకు గుర్తింపు లభించింది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనేనని శ్రీకాళహస్తీశ్వరస్వామి పాలకమండలి చైర్మన్, అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు. పట్టణంలో బుధవారం శ్రీకాళహస్తి టైలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అసోసియేషన్‌కు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందదన్నారు. అన్నదానం చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, గౌరవ సలహాదారులు చాంద్‌బాషా, శ్రీనివాసులు, సభ్యులు అశోక్, అమర్‌నాథ్, రాజా, సుధాకర్, సెల్వ, నాగేంద్ర, బత్తినయ్య, మల్లికార్జునయ్య, మునిలక్ష్మి, రేవతి పాల్గొన్నారు.

దర్జీలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

సత్యవేడు: ఆర్థికంగా వెనుకబడి ఉన్న దర్జీలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటోందని టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇస్మాయిల్ అన్నారు. బుధవారం సత్యవేడులో టైలర్స్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. కుట్టుమిషన్ సృష్టించిన విలియమ్స్ హౌస్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఇస్మాయిల్ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి టైలర్ల సంక్షేమం కోసం జగనన్న చేదోడు పథకం కింద ఏటా రూ. 10 వేలు అందించడం ఆనంద దాయకమన్నారు. సంఘం ఉపాధ్యక్షుడు మణి, సెక్రటరీ ఎం.మురళి, బాబు, ఆర్ఎస్ సుబ్రమణ్యం, ఉదయ్, కార్తిక్, ముద్దు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

జగనన్న హయాంలోనే టైలర్ల అభ్యున్నతి

వరదయ్యపాళెం: టైలర్ల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలు చర్యలు తీసుకుంటున్నారని టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక మండల అధ్యక్షుడు ఆంబాకం చిన్నిరాజ్ తెలిపారు. టైలర్స్ డే సందర్భంగా వరదయ్యపాళెంలో పేదలకు అన్నదానం నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టైలర్ వృత్తిలో కొనసాగుతున్న కార్మికులకు 50ఏళ్లకే పింఛన్ ఇవ్వాలని, టైలరింగ్ వృత్తిని పరిశ్రమగా ప్రభుత్వం గుర్తించాలని డిమాండ్ చేశారు. అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

నేడు ఎంపీ గురుమూర్తి పర్యటన

నారాయణవనం: తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి గురువారం మండల కేంద్రంలో పర్యటించనున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ సొరకాయలు, ఏపీఎం మమత సంయుక్తంగా తెలిపారు. స్థానిక శ్రీసొరకాయలస్వామి కల్యాణ మండలంలో మధ్యాహ్నం 3 గంటలకు వైఎస్సార్ ఆసరా నగదు పంపిణీ, జగనన్న కాలనీల్లో జరిగిన పనులకు సంబంధించి బిల్లుల చెక్కులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎంపీ పంపిణీ చేస్తారని ప్రజాప్రతినిధులు, డ్వాక్రా మహిళలు పాల్గొనాలని కోరారు.

మహా శివరాత్రి పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఆలయ చైర్మన్ సురేష్, హరిశ్చంద్రారెడ్డి

పిచ్చాటూరు: మండలంలోని రామగిరిలో జరగనున్న మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల పోస్టర్లను దేవస్థానం చైర్మన్ సురేష్, సింగిల్ విండో చైర్మన్ కేటీ హరిశ్చంద్రారెడ్డి బుధవారం ఆవిష్కరించారు. మధ్యాహ్నం స్థానిక ఎంపీపీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ పల్లవుల కాలం నాటి రామగిరి ఆలయంలో స్వయంభుగా శ్రీవాలీశ్వర స్వామి వెలశారని, మార్చి 8 నుంచి ఉత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఉదయం ప్రత్యేక అభిషేక పూజలు, మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం గ్రామోత్సవం ఉంటుందని వివరించారు. సర్పంచ్ సతీష్, కోఆప్షన్ సభ్యుడు ఇస్మాయిల్, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గోవిందన్, నాయకులు అబ్రహం, శేఖర్, రాధ పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి



సత్యవేడు: ప్రదర్శనలను పరిశీలిస్తున్న ఉపాధ్యాయ బృందం



శ్రీకాళహస్తి: మాట్లాడుతున్న ప్రిన్సిపల్ శ్రీలత

శ్రీకాళహస్తి: విద్యార్థులు మెదడుకు పదును పెట్టి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఎస్వీయే ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీలత తెలిపారు. బుధవారం నేషనల్ సైన్స్‌డేను కళాశాలలో ఘనంగా నిర్వహించారు. అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు. మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ బి.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. పలు ప్రైవేటు విద్యాసంస్థల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పలు నమూనా ప్రయోగాలను ప్రదర్శించారు. వ్యాసరచన, క్విజ్, వకృత్వ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశఋారు. .

ప్రయోగాలలో నూతన ఒరవడి

నారాయణవనం: ప్రభుత్వ పాఠశాలల్లో సాంకేతికతను జోడించి విద్యా ప్రమాణాలను పెంచడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐఎఫ్‌పీ(ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్) ద్వారా ఆన్‌లైన్‌లో ప్రయోగ నమూనాల ప్రదర్శనతో నూతన వొరవడికి శ్రీకారం చుట్టారు. సైన్స్ డే సందర్భంగా నారాయణవనం బాలికల ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థుల బృందం అటల్ థింక్ కేంద్రం ఇన్‌చార్జి శ్యామలత, హెచ్‌ఎం శశికల చొరవతో ఆన్‌లైన్‌లో ఐఎఫ్‌పీ ద్వారా పలు సైన్స్ ప్రయోగాలను రూపొందించి వివరించారు. అలాగే స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ప్రయోగాల ప్రదర్శనను ఎంఈవో గోవిందస్వామి, హెచ్‌ఎం సులోచనలు ప్రారంభించారు.

సత్యవేడు: స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం కే.భారతి ఆధ్వర్యంలో సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం కలిగిన సైన్స్ నమూనాలను ప్రదర్శించారు. వ్యాసరచన, వకృత్వ పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు.

నాగలాపురం: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఫ్లస్‌లో సైన్స్ ప్రదర్శనను ఎంఈఓ బాపయ్య ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సీవీ రామన్ జీవిత విశేషాను వివరించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. హెచ్‌ఎం కస్తూరయ్య, పీడీ బాబు పాల్గొన్నారు.

ప్రయోగాలతో మేధస్సు పెరుగుతుంది


బుచ్చినాయుడుకండ్రిగ: ప్రయోగాలు చేయడం ద్వారా విద్యార్థులలో మేధస్సు పెరుగుతుందని ఎంఈఓ రవీంద్రనాథ్ తెలిపారు. బుధవారం మండలంలోని పాఠశాలల్లో సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ నమూనాలను ఆయన పరిశీలించారు. హెచ్‌ఎం రమణయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ఏర్పేడు మండలంలో..


ఏర్పేడు: మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల రసాయనిక, భౌతిక శాస్త్ర ప్రయోగాలను ప్రదర్శించారు. ఎంఈఓ ప్రేమలత, హెచ్‌ఎంలు సునీత, నిర్మల్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

వరదయ్యపాళెం: విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని హెచ్‌ఎం విమలకుమారి అన్నారు. పాండూరు హైస్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు వివిధ వైజ్ఞానిక ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. క్విజ్, వకృత్వం, చిత్రలేఖన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.







నారాయణవనం : ఐఎఫ్‌పీ ద్వారా ప్రయోగాన్ని వివరిస్తున్న విద్యార్థిని, బీఎన్‌కండ్రిగ: సైన్స్ గీతానికి విద్యార్థినుల నృత్యం, వరదయ్యపాలెంలో..

గ్రామ పంచాయతి కార్యాలయము, నారాయణవనం

రి.క. నెం:16 /2024 | తేది: 28.02.2024

బహిరంగ వేలము ప్రకటన

నారాయణవనం గ్రామ పంచాయతీ వేలపు నోటిఫికేషను తిర్మానము నెం: 373 తేది :31.01.2024 మేరకు తేది :01.04.2024 నుండి తేది : 31.03.2025 వరకు అమలులో కి వచ్చినట్లు తీర్మానించియున్నారు. ఈ క్రింది తెలిపిన ఐటములకు 2024-2025 సం.నకు తేది : 06.03.2024, బుధవారము ఉదయం 10-30 గం.లకు నారాయణవనం గ్రామ పంచాయతీ కార్యాలయము వద్ద బహిరంగ వేలము వేయబడును.ఈ వేలపు నోటిఫికేషను మరు ఉత్తర్వులు వరకు అమలులో యుండును.

వేలపు షరతులు

1.వేలములో పాల్గొనదలచినవారు ఈ క్రింది షరతులు అంగీకరిస్తూ అందులకు బద్ధులై వేలము నందు పాల్గొనవలెను. 2.సాల్వెన్సీ సర్టిఫికేటుగాని ఇంటి వాల్యుయేషన్ సర్టిఫికేటుగాని పొంది పాటలో పాల్గొనుటకు ముందు వేలము నిర్వహించబడు అధికారికి దరఖాస్తు చెసుకొనవలయును. 3.సాల్వెన్సీ సర్టిఫికేటుగాని ఇంటి వాల్యుయేషన్ సర్టిఫికేటుగాని చూపబడిన మొత్తము కంటే ఎక్కువగా పాడరాదు. ఒక వేళ పాడితే వేలము ముగిసిన వెంటనే సాల్వెన్సీ ఉన్నవారు యితరులు ఎవరైననూ పూచికత్తు యివ్వవలెను. కాబట్టి పాటదారులు ముందు జాగ్రతగా పూచకత్తు యిచ్చే సాల్వెన్సీ, ఇంటి వాల్యూవేషన్ వున్న వారిని సేకరించుకొవలెను.4.వేలములో పాల్గొనదలచిన వారు ప్రతి ఒక్కరు పాటలో పాల్గొనుటకు ముందు ఈ క్రింది కనబరచిన విధముగా ధరావత్తు మొత్తము చెల్లించి పాల్గొనవలయును.5. సాల్వెన్సీ సర్టిఫికేటుపొందిన వారే వేలము పాటలలో నేరుగా పాల్గొనవలెను. వారి తరపున యితర వ్యక్తులను వేలము పాట పాడుటకు అనుమతించబడదు.

వ. నం:	గుత్త వివరములు	సాల్వెన్సీ వారు చెల్లించవలసిన ధరావతు డి.డి.ద్వారా రూ.	సాల్వెన్సీ లేనివారు చెల్లించవలసిన ధరావతు రూ.	సాల్వెన్సీగాని ధృవపత్రమును పొందవలసిన మొత్తము రూ.	కాల పరిమితి
1	దినసరి కూరగాయల మార్కెట్టు	30,000/-	40,000/-	1,00,000/-	01.04.2024 నుండి 31.03.2025
2	వారపు సంత	5,00,000/-	6,00,000/-	8,00,000/-	01.04.2024 నుండి 31.03.2025
3	టూరిస్టు బస్టాండు	1,50,000/-	2,00,000/-	5,00,000/-	01.04.2024 నుండి 31.03.2025
4	ఆటో స్టాండు (APSRTC మినహా)	70,000/-	1,00,000/-	1,50,000/-	01.04.2024 నుండి 31.03.2025
5	జంతువధశాల	10,000/-	30,000/-	50,000/-	01.04.2024 నుండి 31.03.2025
షాపింగ్ కాంప్లెక్స్ గదులు					
1	రూం నెం.2,4,5	5,000/-	10,000/-	20,000/-	01.04.2024 నుండి 31.03.2025
2	రూం నెం.3	4,000/-	8,000/-	15,000/-	01.04.2024 నుండి 31.03.2025
3	మహిళా కో-ఆపరేటివ్ సూపర్‌బజార్	5000/-	10,000/-	50,000/-	01.04.2024 నుండి 31.03.2025

గుత్తకాలము పూర్తి అయ్యే తేది : 31-03-2025 వరకు మూలధన ధ్రువపత్రము దాని దాఖలు పరచిన వారు మరియు పూచీకత్తు యిచ్చిన వారు తమ స్థిరాస్తులను విక్రయించకూడదు. అట్లు విక్రయించిన యెడల అది చెల్లనేరదు..ఇతర వివరములకు కార్యాలయపు పని వేళల యందు గ్రామపంచాయతి వారిని సంప్రదించవలయును.

రి.క. నెం:17/2024 | తేది: 28.02.2024

టెండరు ప్రకటన

2024-25 సంవత్సరమునకు తిరుపతి జిల్లా, నారాయణవనం మండలం, నారాయణవనం గ్రామపంచాయతికి అనగా 01.04.2024 నుండి 31.03.2025 సంవత్సరం వరకు గ్రామ పంచాయతీకి ఈ దిగువ తెలిపిన ఐటముల మేరకు తేది: 07.03.2024 గురువారం ఉదయం 10:00 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయము నందు సీల్డు టెండర్లు కోరబడుతున్నది. సదరు టెండరు వేయు వారు ఈ క్రింద తెలిపిన టెండరు ధరావత్తు చెల్లించి టెండర్లలో పాల్గొనవచ్చును. అదే రోజు సాయంత్రం 04:00 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయము నందు టెండరు దారు సమక్షంలో టెండరు తెరవబడును. టెండరు షెడ్యులు 29.02.2024 నుండి నారాయణవనం గ్రామ పంచాయతీ నందు రూ. 500.00 చెల్లించి టెండరు షెడ్యులు పొందవచ్చును. మిగతా వివరములను కోరు వారు కార్యాలయ పని వేళలో పంచాయతి వారిని సంప్రదించి తెలుసుకొనవచ్చును.

వ. నెం:	వివరాలు	టెండర్ షెడ్యూల్ ఖరీదు	టెండర్ దారులు చెల్లించవలసిన ధరావతు మొత్తం రూ
1	రక్షిత నీటి సరఫరా పరికరములు సప్లయ్ చేయుట (ISI)	500/-	10,000/-
2	ప్రజారోగ్య పరికరములు సప్లయ్ చేయుట (ISI)	500/-	10,000/-
3	విద్యుత్ వీధి దీపముల పరికరములు(LED లైట్లు మరియు విడి పరికరములు) ISI మార్కు కలిగినవి.	500/-	10,000/-
4.	సబ్ మెర్సిబుల్ మోటార్లు రీవైండింగ్ మరియు పంపు రిపేర్లు చేయుటకు	500/-	3,000/-
5	స్టేషనరి సప్లయ్ చేయుట	500/-	1,000/-
6.	గ్రామ పంచాయతిలోపనిచేయు పారిశుద్ధ్య సిబ్బందికి మరియు రక్షిత నీటి సరఫరా సిబ్బందికి సబ్బులు, యూనిఫారం దుస్తులు, నూనె మరియు ఇతరములు సరఫరా చేయుటకు	500/-	10,000/-

గమనిక: 1. ఎ.పి.జి.యస్.టి.జి.యస్.టి. ధృవపత్రములు కలిగిన ఐయస్ఐ మార్కు గల వస్తువులు సప్లై చేయగలవారు మాత్రమే పాల్గొనాలి. 2. టెండరు రద్దు చేయుటకు, మరియొక తేదికి వాయిదా వేయుటకు కార్యదర్శి వారికి పూర్తి అధికారము కలదు. 3. గ్రామ పంచాయతి ఆర్థిక పరిస్థితులను బట్టి బిల్లులు చెల్లించబడును. టెండరు రేట్లు మార్కెటు రేట్లకు లోబడి వుండవలెను.

షణ్ముగం, పి.టి., M.Com.,
పంచాయతీ కార్యదర్శి, నారాయణవనం గ్రామ పంచాయతీ
నారాయణవనం మండలం.

శ్రీమతి కె.జి.శారదమ్మ,
గ్రామ సర్పంచ్, నారాయణవనం గ్రామ పంచాయతీ
నారాయణవనం మండలం.